16వ
సూర్య
నేటి దినపత్రిక
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,24 నవంబర్ 2023

37వ డివిజన్‌లో జనసేన 'దివ్యాంగులకు భరోసా' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నాయకులు పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు చోడిసెట్టి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం 37 వ డివిజన్లో పాతబస్ స్టాండ్ ప్రాంతంలో దివ్యాంగులు భరోసా యాత్ర జరిగింది.ఈ యాత్రలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు దివ్యాంగురాలు మరాడి ధనలక్ష్మిని కలిసి వారి సమస్యలపై చర్చించి భరోసానిచ్చే ప్రయత్నం చేస్తారు. దివ్యాంగులపై జాలి చూపిస్తూ వారి మనోభావాలని బలహీనపరచకూడదన్నారు. వారిమీద ఉన్న గౌరవభావాన్ని మనసులో ఉంచుకుని సమాజంలో మనతో సమానంగా పాల్గొనేటట్టు చేస్తే దివ్యానుగులు మరింత ఆత్మనిర్భరతతో మరిన్ని విజయాలు సాధిస్తారన్నారు, ఇందుకు నిదర్శనం హెలెన్ కెల్లర్, స్టీఫెన్ హేకింగ్ ల చరిత్రే అన్నారు. కానీ అలాంటి చర్యలు ఏవీ చేయని ఈ వై.సి.పి ప్రభుత్వం ఈ నాలుగున్నర ఏండ్లలో తీసుకోలేదనీ, వీరిని ఇంత చిన్న చూపుచూస్తున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇది తగదన్నారు. రిటర్న్ గిఫ్ట్ అంటే ఏంటో అనుకున్నామనీ ఇలా పాలనలోను అభివృద్ధిలోను తిరోగమనం అని అనుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బలసాడి శ్రీను, పెనుపోతు సత్తిబాబు, కిషోర్, దండిపోలు బాబూరావు, రవి వర్మ రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాదీ తోఫా 4వ విడత వర్చువల్ విధానంలో సొమ్ము జమ

- జిల్లాలో 2023 లో నాలుగు విడతల్లో 1622 మందికి రూ.12.18 కోట్ల లబ్ది

- 4వ విడతలో జిల్లాకు చెందిన 315 మంది లబ్ధిదారులకు రూ.2,35,85,000 ప్రయోజనం

-కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాదీ తోఫా 4వ విడతలో అర్హులైన వధువు కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, భవన ఇతర నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం కింద జిల్లాకు చెందిన 315 మంది లబ్దిదారుల జంటలకు రూ.2,35,85,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయ్యాడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఉదయం తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాదీ తోఫా 4వ విడత ఆర్థిక ప్రయోజనాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు విడుదల చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచిజిల్లాకలెక్టర్, ఎంపి మార్గాని భరత్ రామ్ లబ్దిదారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే.మాధవీలత మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ సమయంలో ఆసరాగా నిలిచేందుకు కళ్యాణ మస్తు,షాధితోఫా కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని అన్నారు. 2023లో గత నాలుగు విడతల్లో జిల్లాకు చెందిన 1622 మంది లబ్ధిదారులకు సుమారు రూ.12 కోట్ల 18 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో తొలి విడతగా 108 మంది జంటలకుకి రూ.91.05 లక్షలు, మే నెలలో రెండో విడతలో 522 మందికి రూ.3.82 కోట్లు, ఆగస్ట్ నెలలో 3 వ విడతలో 677 మందికి రూ.5కోట్ల8లక్షల35 వేలు జమ చెయ్యడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో నాల్గవ విడత క్రింద 315 మందికి రు.235.75 లక్షలు లబ్ధిదారుల ఖాతాలకు జమచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.యంపి.మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం జగనన్న ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా పథకం ప్రారంభం నుండి ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం



పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి, ఇప్పటి వరకు 3. 348.84 కోట్ల రూపాయలను 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన జగనన్న ప్రభుత్వం జమ చేసిందన్నారు.జూలై-సెప్టెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాప్ తోఫా" క్రింద రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని వధువుల తల్లుల ఖాతాల్లో ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జమ చేసారని పేర్కొన్నారు.

-కేటగిరీ వారీగా 4వ విడత లబ్ధిదారులు : ఎస్సీలకు రు.1 లక్ష చొప్పున 118 మందికి రూ. 118 లక్షలు, ఎస్సీ లను కులాంతర వివాహాలు చేసుకున్న ఐదుగురు లబ్దిదారులకు రు.1.20 లక్షలు చొప్పున రూ .6 లక్షలు, బీసీలకు 159 మంది లబ్దిదారులకు రు.50 వేల రూపాయలు చొప్పున 81.51 లక్షల రుపాయలు, బీసీ కులాంతర వివాహాలు చేసుకున్న 21 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.75 వేలు చొప్పున రూ.15.75 లక్షలు, మైనార్టీలకు ఒక్కోక్కరికీ రూ.1 లక్ష చొప్పున 4 గురుకి రూ.4 లక్షలు, మైనార్టీ కులాంతర వివాహాలు చేసుకున్న లబ్దిదారులకు రూ .1.20 లక్షలు చొప్పున ఒకరికి రూ. 1.20 లక్షలు, దివ్యాంగుల లబ్దిదారులకు రు.1.50 లక్షల చొప్పున 6 గురు లబ్దిదారులకు రూ.9 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల కేటగిరీలో ఒకరికి రూ. 40 వేల రుపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డి ఆర్డీఏ పి. వీణా దేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్. సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే ఎస్ జ్యోతి, రుడా మాజీ ఛైర్ పర్సన్ ఎమ్. షర్మిలా రెడ్డి, ఇతర అధికారులు లబ్దిదార జంటలు పాల్గొన్నాయి.

వైసీపీని తరిమి కొట్టేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సిద్ధం

- కొండబాబు మరియు శశిధర్



కాకినాడ, మేజర్ న్యూస్ : వైసీపీ పార్టీని ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఇన్చార్జ్ వనమాడి కొండబాబు, ముత్తా శశిధర్ లు పేర్కొన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి కార్యాచరణతో స్థానిక 37వ డివిజన్ నందు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా అంబేద్కర్ భవన వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం డివిజన్ నందు పర్యటించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచక, విధ్వంసక, అవినీతి పాలనను రానున్న ఎన్నికల్లో తరిమేసేందుకు ప్రజలు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని, వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తూ రాష్ట్ర వనరులను దోచుకుంటుందని, చంద్రబాబు సారధ్యంలో తెలుగుదేశం-జనసేన పార్టీ ప్రభుత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కోలేక జగన్ రెడ్డి పన్నుతున్న కుట్రలను ప్రజల గమనిస్తున్నారని, చంద్రబాబు పట్ల ప్రజల్లో పెరుగుతున్న జనాదరణను చూసి జగన్మోహనరెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పవన్ కళ్యాణ్ చంద్రబాబు ప్రజా పక్షాన నిలబడి పోరాటం చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు కోసం, రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తోట సుధీర్, తలాటం సత్య, మల్లాడి గంగాధరం, బడే కృష్ణ, పాలెపు ధర్మారావు, తుమ్మల రమేష్, మద్దు విజయ్, బంగారు సత్యనారాయణ, మల్లాడి నూకేష్, వాసిరెడ్డి శివ, మల్లాడి లోవరాజు, అట్ల సత్యనారాయణ, చింతా పేర్రాజు, రేవు సురేష్, బలసాడి శ్రీను, లోవరాజు, కొప్పాడి రాజు, బొడ్డు రాజు, ఎం.డీ ఆన్సర్, గుత్తుల రమణ, పంతాడి రాజు, జొన్నాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌ని గౌరవించుకోడం మన సాంప్రదాయం

- 23వ డివిజన్‌లో జనసేన 'సమాజానికి మీరే గౌరవం, కావాలి మాకు మీ అనుభవం'

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం, కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం సిటీ సహాయ కార్యదర్శి వాడ్రేవు లోవరాజు ఆధ్వర్యంలో 23వ డివిజన్ జగన్నాధపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ ప్రాంతంలో జరిగింది.సమాజంలో వివిధరకాల వయసులవారు ఉంటారనీ, చిన్న వయసు పిల్లలకు పెద్దవారు తమ అనుభవాల సారాన్ని చెప్పి వారికి మార్గనిర్దేశం చేయడం మన సంస్కృతి అన్నారు. సీనియర్ సిటిజన్స్‌ని గౌరవించుకోడం మన సాంప్రదాయమన్నారు, ఇందులో భాగంగా నగరంలో వీరిని కలిసి ఆశీర్వాదాలు తీసుకుని జనసేన పార్టీకి వీరియొక్క సలహాలు, సూచనలను అందించవలసినదిగా కోరారు. సమాజంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలను రూపుమాపేందుకు వీరి అనుభవంతో మెరుగైన మార్గాన్ని జనసేన పార్టీకి తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌కి అందించవలసినదిగా పోస్టల్ కవర్లను అందచేస్తూ కోరారు.ఈ కార్యక్రమంలో సిటి సహాయ కార్యదర్శి శ్రీరామచంద్ర మూర్తి, జనసేన పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్, చీకట్ల శ్రీనివాస్, ర్యాలి గని, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జికి ఘన వీడ్కోలు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి దేవి బదిలీ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆమెకు ఘనంగా వీడ్కోలు చెప్పారు. 26 నెలలు న్యాయమూర్తిగా పనిచేసిన ఆమె బార్ అండ్ బెంచ్‌లో మధ్య సుహృభ్భావాన్ని నెలకొల్పారని న్యాయవాదులు కొనియాడారు. జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలపై, ఉచిత న్యాయ సహాయం పట్ల విజ్ఞానం కల్పించారన్నారు. విచారణలు, తీర్పులివ్వడమే కాకుండా, సామాజిక దృష్టితో, అనేక సమస్యలు, పరిష్కరించారని అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్ న్యాయమూర్తిని ప్రసంసించారు. అనంతరం న్యాయమూర్తి ని బార్ అసోసియేషన్ కార్యవర్గం దుశ్శాలువా కప్పి, జ్ఞాపిక బహుకరించి, పూల మాలలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భారీ కార్యవర్గ సభ్యులు సత్యవాణి, చిన్నం వీరెడ్డి, పిల్లా పృద్వి, సీనియర్ న్యాయవాదులు వివిఆర్ సుబ్రహ్మణ్యం, వి.గోపాలరావు, బినయ్ బాబు, ఆర్.వి.జి. మణిబాబు, అల్లం గనిరాజు, శాస్త్రి, దొమ్మలపాటి సత్యనారాయణ, ఐ.గంగాధర్, కె.వి.వి. సత్యనారాయణ, జాన్ రత్నం, తదితర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో లయన్స్ ఎలైట్ సేవలు - ముంజులూరి

కాకినాడ, మేజర్ న్యూస్ : లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని రంగాలలోను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అవసరాలకు అనుగుణంగా సేవా ప్రణాళికలను రూపొందించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని క్లబ్ వ్యవస్థాపకులు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో మైలవరపు సత్యనారాయణ (ఎమ్మెస్సార్) నేతృత్వంలో తిరుమలతో బాటు అనేక పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం ద్వారా సభ్యులలో ఆధ్యాత్మిక భావనతో బాటు సమాజ సేవాభావన కూడా మరింతగా వృద్ధి చెందడం శుభపరిణామం అన్నారు. లయన్స్ పాలనాపరమైన వ్యవహారాల వల్ల తాను తిరుమల పర్యటనకు వెళ్ళకపోయినప్పటికీ స్వామివారి ప్రసాదం మరియు వస్త్రాలను ఎమ్మెస్సార్ అందించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పర్యటనలో పాల్గొన్న బృంద సభ్యులలో నూతనోత్సహంతో పాటు వ్యక్తిగత పరిచయాలు మరింతగా పెరగడం అభినందనీయమని అన్నారు. స్వామివారి ప్రసాదం స్వీకరించడంతో తాను కూడా పర్యటన అలౌకిక ఆనందాన్ని పొందానని ఎమ్మెస్సార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఎమ్మెస్సార్ మాట్లాడుతూ ఈ పర్యటన లయన్స్ ఎలైట్ గౌరవాన్ని మరింతగా పెంచిందని, అందుకు దోహదపడిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ పర్యటనలో పాల్గొనని సభ్యులకు స్వామివారి ప్రసాదాన్ని మరియు వస్త్రాన్ని అందించడం ద్వారా తన కర్తవ్యాన్ని నెరవేర్చానన్న భావం వ్యక్తం చేసారు. ఈ పర్యటనలో వ్యక్తిగత కారణాల వల్ల పాల్గొనని ప్రముఖ మెరైన్ సంస్థ అధినేత బడే గోవిందరావు, సత్తిరెడ్డిలకు ప్రసాదాన్ని అందించడం జరిగిందని, వారంతా త్వరలో జరిగనున్న పర్యటనలలో పాల్గొంటామని చెప్పారు. ఈ పర్యటనలో పాల్గొన్న క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బులుసు కిషోర్‌కుమార్, ఆర్మీ విశ్రాంత అధికారి పిరాడి మంగరాజుతో పాటు పలువురు సభ్యులు పర్యటన పట్ల అభిప్రాయాలు తెలుపుతూ భవిష్యత్‌లో కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేయవల్సిందిగా విజ్ఞప్తులు చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు.

'ముసురుమిల్లి' ప్రాజెక్టు కాలువకు గండ్లు

- నీటి ప్రవాహం తీవ్రతతో రైతులు ఇబ్బందులు

- పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ముసురుమిల్లి జలాశయం నుండి రైతులు పంట పొలాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు ప్రధాన కాలువకు పలు చోట్ల గండ్లు పడడంతో నష్టపోతు న్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంపచోడవరం మండలం ఫోక్స్ పేట, దేవరాతిగూడెం గ్రామాల సమీపంలో ముసురుమిల్లి పంట కాలువ గట్టు పైనుండి నీరు రైతులకు చెందిన పంట పొలాలకు ప్రవహించడం వల్ల నష్టం జరుగుతుందని రంపచోడవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారం సురేష్ బాబు పేర్కొన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఈవిధంగా కాలువ నీరు పంట పొలాల్లోకి రావడంవల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని గిరిజన రైతులు వాపోయారు. గతంలో ఈవిషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి గండ్లు పూడ్చాలని కోరామన్నారు. అయితే గత దాఖ్వా పంట సమయంలో మరమ్మతులు కోసం కాలువ కట్టేసి సాగు నీరు లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసారన్నారు. ముసురుమిల్లి పంట కాలువకు మరమ్మతులు సరిగా చేయకపోవడంతో పలుచోట్ల గట్టు పై నుండి నీరు పొలాల్లోకి రావడంవల్ల రైతులు నష్టపోతున్నామని తెలిపారు. కొన్ని చోట్ల ఇసుక బస్తాలు వేసి నీరు తాత్కాలికంగా ఆపినా మరోచోట ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రంపచోడవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారం సురేష్ బాబు పేర్కొన్నారు. రైతులు వేసుకున్న పంటలు నాశనం కాకముందే పంట కాలువ గట్లు మరమ్మతులు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జెఎన్టీయుకెను సందర్శించిన ఇథియోపియా ఉన్నత విద్యాశాఖాధికారి అసలత్ హెచ్.జార్జ్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ఆహ్వానం మేరకు ఇథియోపియా దేశ ఉన్నత విద్యా శాఖాధికారి అసలత్ హెచ్.జార్జ్ గురువారం ఉదయం జెఎన్‌టియుకె యూనివర్శిటీని సందర్శించారు. ముందుగా అసలత్ హెచ్.జార్జ్ జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజుని విసి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి యూనివర్శిటీ అందిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అసలత్ హెచ్.జార్జ్ ఇథియోపియన్ విద్యార్థులకు వివిధ కోర్సులలో ప్రవేశాలు, పరిశోధనలు, స్టూడెంట్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్స్, కల్చరల్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్స్ చేపట్టేందుకు గాను ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాద రాజుతో చర్చించారు. ముఖ్యంగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్) ద్వావరా విద్యార్థులు జెఎన్‌టియుకెలో ప్రవేశాలు పొందేటపుడు యూనివర్శిటీలోని సౌకర్యాలు, వసతి గృహాలు, మౌలిక వసతులు, ప్రయోగశాలలను ఆయన సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, ఎఫ్‌యుఆర్ అడ్వయిజర్ డా.షేక్ సులేమాన్‌లు జెఎన్‌టియుకెలో అందిస్తున్న కోర్సులు, విభాగాలు, వసతులు, సౌకర్యాలు తదితర అంశాలను ఇథియోపియా దేశ ఉన్నత విద్యాశాఖాధికారి అసలత్ హెచ్.జార్జ్‌కి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, గ్రీన్ క్యాంపస్ ఇనీషియేటివ్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ఎఫ్‌యుఆర్ అడ్వయిజర్ డా.షేక్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్సఫార్మర్స్‌ల చోరీలను నియంత్రించాలి

- వల్లభనేని చందు

ఎటపాక, మేజర్ న్యూస్ : విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను కొంతమంది దొంగలు ఎత్తుకెళ్తున్నారని దానివల్ల రైతన్నలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎత్తుకెళ్లే దొంగలను పట్టుకోవాలని అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పోలిస్ అధికారులను కోరారు. ఈ సంధ్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పోలీస్‌శాఖ అధికారులకు తెలియ జేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని ఇటీవల కాలంలో మన ప్రాంతంలో వరుస దొంగతనాలు జరుగుతున్నవి అని, ముఖ్యంగా రైతుల పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్, ఆలయాల్లో హుండీలు, ఇళ్ళల్లో వస్తువులు, చివరికి పశువులు కూడా దొంగలిస్తున్నారనీ, పలుమార్లు అందరూ మీ దృష్టికి తీసుకురావడం జరిగింది అని, మీరు కూడా మీ వంతు కృషి చేస్తున్నారు కానీ, అవి ఇటీవల కాలంలో ఎక్కువ అవడం తప్ప తగ్గిన దాఖలాలు లేవు అని, బుధవారం రాత్రి తోటపల్లి గ్రామంలో మూడు ట్రాక్టర్ బ్యాటరీలు దొంగలించడం జరిగింది అని, రైతులు పంటలు చేతికి వచ్చే సమయంలో ఇవి మళ్లీ సమకూర్చుకోవడం వాళ్లకు తలకు మించిన పని అని, అందరూ కూడా చాలా అభద్రతా భావంలో ఉన్నారు అని, మీరు దయచేసి ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నివారణ చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున మరియు ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నారని ఆయన అన్నారు.

అర్హులందరికీ పథకాలందిస్తాం

- అదే ప్రభుత్వ లక్ష్యం

- సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ, మేజర్ న్యూస్ : అర్హత కలిగిన ప్రతీ ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడైనా అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. స్థానిక 16వ డివిజన్ గోగుదానయ్యపేట ప్రాంతంలో గురువారం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ప్రదర్శన పలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, , వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇళ్ళవద్దకు వచ్చినప్పుడు స్థానికులు పథకాలు అందకపోతే వివరాలను తెలియజేయాలని సూచించారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇంటింట సర్వే చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్ల జోగారావు, పేర్ల రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని ప్రచారంలో ఎటపాక సిపిఐ బృందం

ఎటపాక, మేజర్ న్యూస్ : సార్వత్రిక కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ బలపరచిన కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుని గెలిపించేందుకు ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఎటపాక సిపిఐ బృందం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈనెల 30 న జరిగే సర్వత్రిక ఎన్నికల్లో సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎపి అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, సిపిఐ బృందం రంగమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో మహాసంకల్ప యాత్ర

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో మహాసంకల్ప యాత్ర నిర్వహించారు. ప్రభుత్వం నవరత్నాల పేరుతోటి పేద ప్రజలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఆర్భాట ప్రచారాలు తప్ప అభివృద్ధి శూన్యమని రాజబాబు ఆరోపించారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ఈ కోడూరుపాడు గ్రామంలో ప్రతి పేటలోను పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రజలకు రాజబాబు మాట ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పిల్లా ప్రసాద్, పప్పుల సూరిబాబు, పాటి సింహాద్రి, పాటి వెంకట రామయ్య, చుట్టుగుల్ల ముకేష్, వంగా నాయుడు, వర్రే సూరిబాబు, కంకిపాటి వీరబాబు, పెమ్మిరెడ్డి నాగబాబు, కాణిపూడి రమేష్, ఈతకోట రవినాని తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకే 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

కాకినాడ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ, విక్షిత్ భారత సంకల్పయాత్ర పర్యవేక్షకులు ఉమా నండూరి తెలిపారు. జిల్లాలో వీక్షిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహణ ఏర్పాట్లపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని విధాన గౌతమి సమావేశ మందిరంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై ఇతర రాష్ట్రాల్లో కన్నా ఇక్కడ ప్రజల్లో పూర్తి అవగాహన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంకా ఈ పథకాల లబ్ధి పొందనివారిని గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. వివిధ పథకాలు పొందిన లబ్ధిదారులను గుర్తించి వారి అభిప్రాయాలను ప్రజలకు తెలియచెప్పాలని ఆమె సూచించారు. ఈ నెల 24వ తేదీ నుండి జనవరి 25,2024 వరకు ఈ కార్యక్రమం దేశమంతా జరుగుతుందని ఆమె తెలిపారు. బ్యాంకర్లు, హాస్టల్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఒక వాహనం ద్వారా రోజుకు రెండు గ్రామాలలో వికసిత్ భారత్ కార్యక్రమాలు

నిర్వహించాలని అన్నారు. కాకినాడ జిల్లాలో భారత్ విక్షిత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలో విక్షిత్ భారత్ సంకల్ప యాత్రకు చేపట్టిన కార్యాచరణ నిర్వహణ ఏర్పాట్లు బాగున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న 60 రోజులు ఈ కార్యక్రమాన్ని పటిష్ట అమలు చేయాలన్నారు. కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని, పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అన్ని పథకాలు అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. భారత్ వికసిత్ సంకల్పయాత్ర ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సంబంధించి అన్ని స్కీములు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలోని 385 గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్రం నుంచి వచ్చే మూడు వాహనాలు ద్వారా రోజుకు రెండు గ్రామాల చొప్పున ఆయా డివిజన్లో పర్యటించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని మరింత ప్రయోజనం పొందే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన, ముద్ర, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, స్టాండప్ ఇండియా, జననీ శిశు సురక్ష కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల్ , గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాలకు సంబంధించిన వివరాలను ప్రచారం చేయడానికి, పథకాలకు అర్హులైనవారిని గుర్తించి పథకాలు అంద చేసేవిధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలాక్కియా, జిల్లా పరిషత్ సీఈవో ఎం.వెంకటరమణారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ జె.నరసింహ నాయక్, డిపిఓ కె.భారతి సౌజన్య, వ్యవసాయశాఖ జెడి విజయ్ కుమార్, డిఆర్‌డిఎ పిడి కె.శ్రీ రమణి, ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ, పశుసంవర్ధకశాఖ జెడి ఎస్.సూర్యప్రకాష్ రావు, ఎల్డీఎం సిహెచ్ఎస్ వి ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం టి.మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం... క్షతగాత్రులను సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే రాజా...

- మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు సూచన...

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : రాజమహేంద్రవరం రూరల్ తిరుమల కాలేజీ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రాజమహేంద్రవరం నుండి సీతానగరం వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదాని వెనుక ఒకటి ఢీకొట్టడంతో ఒక ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులకు (బొబ్బిలంక గ్రామా నికి చెందిన కమ్మిడి సత్యనారాయణ 63,కమ్మిడి లక్ష్మి 55) స్వల్ప గాయాలయ్యాయి. వెనక నుండి వాహనం ఢీకొన వ్యక్తికి (ఊటా సత్యనారాయణ 47)తీవ్ర గాయాలయ్యి రోడ్డు మీద వైద్య సాయం కోసం నిరీక్షిస్తున్నారు. అదే సమయంలో రాజమహేంద్రవరం నుండి సీతానగరం వైపుగా వెళ్తున్న రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా రోడ్డు పైన జరిగిన ప్రమాద సంఘటన దృశ్యాలను చూసి చలించిపోయారు. వెంటనే తన కారు ఆపి కిందికి దిగారు. ప్రమాద సంఘటన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన ముగ్గురిని హుటాహుటిన తన సొంత వాహనంలో గన్ మాన్ ఇచ్చి రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. అత్యవసర సమయంలో తన వాహనంలో బాధిత మహిళను ఆసుపత్రికి తరలించి,వారికివైద్య సేవలు అందించి రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన జక్కంపూడి రాజా వ్యవహరించిన తీరు పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.

28న మధ్వ కార్తీక సమారాధన

కాకినాడ, మేజర్ న్యూస్ : మధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో ఈ నెల 28న కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని స్థానిక గొడారిగుంటలో వేంచేసియున్న శ్రీరమా సహిత సత్యదేవ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మందిర నిర్వాహకులు డా.యాతగిరి పరశురామ్ తెలిపారు. గురువుల ఆశీస్సులతో మధ్వమతానుసారం అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ భక్తులకు భగవంతుని మరియు గురువుల అనుగ్రహాన్ని అందిస్తున్నారని వివరించారు. ఆరోజు ఉదయం 6గం. నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 11గం.కు పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం కార్తీకమాస విశేషాలను ప్రవచన రూపంలో అందించడం జరుగుతుందని, భక్తులందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఇతర వివరాలకు 8074053986లో సంప్రదించవల్సిందిగా కోరారు.

17వ డివిజన్‌లో జనసేన 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్ హామీ' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్ హామీ యాత్రా కార్యక్రమం గురువారం 17 వ డివిజన్ చిన్న మార్కెట్ సెంటర్ జగన్నాధ పురం నందు తల్లిబొయిన సత్యనారాయణ(శ్రీను) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు భవన నిర్మాణ కార్మికులతోను అక్కడున్న వారితో మాట్లాడి వారి కష్టసుఖాలపై వివరాలపై ఆరాతీసారు. భవన నిర్మాణ రంగ కార్మికులు నేడు దయనీయమైన పరిస్థితులలో ఉన్నారన్నారు. ఒకవైపు పనులు లేక ఆదాయం లేక కుటుంబాన్ని పోషించే పరిస్థితిలేక తమ కుటుంబ మహిళలను ఇళ్ళల్లో పాచిపనులకు పంపే పరిస్థితులకు లోను అవుతున్నారనీ, ఇది ఈ వై.సి.పి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పుణ్యమేననీ ఇందుకు తగిన మూల్యం ఈ ముఖ్యమంత్రి చెల్లించుకోవాలన్నారు. ఇలాంటి వాతావరణం వచ్చేలా ఇసుక లభ్యతని తనకబంధ హస్తాలలో ఇరికించుకుని పేదల ఉసురు పోసుకుంటోంది ఈ వై.సి.పి ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు వి.ప్రసాద్, జి.సతీష్, ఎస్.మంగన్న, ఎం. వెంకటేష్, చెక్కా మాణిక్యాలరావు, పి.దుర్గారావు, సత్తిబాబు, రత్నకిషోర్ మరియు జనసేన పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సెబ్ దాడులలో 8 కేసులు నమోదు

- ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

కాకినాడ, మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ యస్. సతీష్ కుమార్ మరియు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి. ప్రేమ్ కాజల్ ఆదేశాలు అనుసారం అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సెబ్ కాకినాడ, అజయ్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో జరిపిన దాడులలో 08 కేసులు నమోదు చేసినారు. 30 లీటర్లు నాటుసారాయి, 400లీటర్లు పులిసిన బెల్లపు ఊట, (నాటు సారాయి తయారుకు సిద్ధం చేసిన)ను స్వాదినపరచు కున్నారు, 06 వ్యక్తులను అరెస్ట్ చేసినారు మరియు 01 వ్యక్తులను కేసులో ఇన్వాల్వ్ చేసినారు. ఇంకనూ పిఠాపురం స్టేషన్ పరిధిలో పట్టుబడిన బెల్లం ఊట కేసులో వ్యక్తిని గుర్తించుటకు దర్యాప్తు జరుగుతుందని అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. మరియు నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ 180 ఎంఎల్ సైజు 40 బాటల్స్ పట్టుబడినా యన్నారు. తుని సెబ్ స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడుతున్న 09వ్యక్తులను తుని మండల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి వద్ద బైండోవర్ చేయడమైనది. ఈదాడులలో తాళ్లరేవు, ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం ఎస్‌హెచ్‌వో లు, ఇంటెలిజెన్స్ ఇన్‌స్పెక్టర్‌ర్లు, డిటిఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్, వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు సచివాలయాలు వారిగా పేర్లు నమోదు చేసుకోవాలి

-ఎంపీడీవో రమేష్

పెరవలి, మేజర్ న్యూస్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సచివాలయాలు వారీగా పేర్లు నమోదు చేసుకోవాలని పెరవలి మండల ప్రజాపరిషత్ ఎంపీడీవో సింగంశెట్టి రమేష్ అన్నారు. నవంబర్ 23 వ తేదీ గురువారం పెరవలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రమేష్ ఆద్వర్యం లో మూడు అంశముల పై సమీక్షా సమావేశము ఏర్పాటు చేయడమైనది. మొదట గా అడుదాం ఆంధ్రా గేమ్స్ పై మాట్లాడుతూ నవంబర్ 27 వ తేదీ నుండి క్రికెట్, కోకో, బడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ ఐదు రకాల గేమ్స్ ఆడేవారు ఆడుదాం ఆంధ్రా గేమ్స్ ఆన్లైన్ వెబ్ సైట్ నందు సచివాలయాల వారీగా, వాలంటీ ల చే సర్వే చేసి నమోదు చేసుకో వలసినదిగా తెలియ జేయడమైనది. ఈ గేమ్స్ ఆడుటకు వయస్సు 15 సంవత్సరాలు పై బడిన పురుషులు మహిళలు పాల్గొన వచ్చును. గ్రామ స్థాయి లో ఆడిన తరువాత, మండలస్థాయి లో ఆడేదారు తదుపరినియోజక వర్గ స్థాయి లో అక్కడ నుండి జిల్లా స్థాయి అక్కడ నుండి రాష్ట్ర స్థాయి వరకు గేమ్స్ జరుగును కుల గణన నవంబర్ 27 నుండి సెన్సెస్ చేయుట పై హౌస్ హోల్డ్ కుల గణన చేయుట పై ఎన్యూమ రేటెర్స్ పంచాయతీ కార్యదర్శిలకు ప్రొజెక్టర్ వేసి మాన్యువల్ గా శిక్షణ ఇవ్వడమైనది. మూడవ అంశము కేంద్ర ప్రభుత్వ పథకముల పై ప్రచారము చేయుటకు గాను వికసిత్ భారత సంకల్ప యాత్ర వాహనము షెడ్యూల్ గురించి గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తెలియజేయడమైనది. ఈ సమీక్షా సమావేశము లో పాల్గొన్న వారు కొవ్వూరు డిఎల్‌డిఓ వి శాంత మణి, మండల అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్, ఆడుదాం ఆంధ్రా గేమ్స్, కులగణన పై తగు జాగ్రతలు వహించుచు చర్యలు చేపట్టవలెను అని తెలిపినారు. మండల ఉపాధ్యక్షులు వేంద్ర శ్రీనివాస్ , గ్రామ ఎంపిటిసి లు , సర్పంచ్ లు, పంచాయతీ విస్తారణ అధికారి సి హెచ్. వెంకటరమణ, ఏఎస్ఓ వేంకటేశ్వర రావు, సీనియర్ అసిస్టెంట్ ఏ వేణు గోపాలా రావు, పంచాయతీ కార్యదర్శులు , గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా జాయింట్ కలెక్టర్

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి గురువారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.ఇలక్కియ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్. వరప్రసాద్ గౌరవప్రదంగా వారిని కలిసి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి జయకృష్ణ, జిల్లా కేంద్ర గ్రంధాలయ ఉప గ్రంధాలయ అధికారి ఇన్చార్జ్ కె. కిషోర్, సిబ్బంది డి.రవి కుమార్, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్. రాజు, ఎం.శ్రావ్య, మరియు టి.సాయి వెంకటరావు పాల్గొన్నారు.

తమ పొదుపు ఖాతాలో నగదు తీసుకోవడానికి లంచం అడుగుతున్నారు

- కలెక్టర్ మాధవిలతకు మొరపెట్టుకున్న ఖండవల్లి డ్వాక్రా మహిళలు

పెరవలి, మేజర్ న్యూస్ : జిల్లా స్థాయిలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలెక్టరేట్లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాధవిలత, ఎస్పీ జగదీష్, జెసి తేజ్ భరత్, డిఆర్ఓ నరసింహులు ఇతర అధికారుల సమక్షంలో పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు ఫిర్యాదును అందజేశారు. వివరాల్లోకి వెళితే తమ పొదుపు ఖాతాలో జమకాబడ్డ నగదు తాము తీసుకోవాలంటే లంచం అడుగుతున్నారు అని స్పందనలో ఖండవల్లి డ్వాక్రా మహిళలు ఫిర్యాదు చేశారు. పొదుపు రుణం 20 లక్షల రూపాయలు మంజూరై సంబంధిత పొదుపు ఖాతాలో నగదు జమ కాబడినప్పటికీ సదరు నగదు ను తీసుకునేందుకు వీలు లేదంటూ పెరవలి మండలం ఏపీఎం సీసీలు అడ్డుకుంటున్నారంటూ పెరవలి మండలం, ఖండవల్లి గ్రామం ఏడో నెంబర్ గ్రామ సంఘానికి చెందిన కిరణ్మయి డ్వాక్రా గ్రూప్ మహిళలు జిల్లా కలెక్టర్ వద్ద తమ గోడును వెల్లపోసుకున్నారు. తమ గ్రూపు ఖాతాల్లో ఉన్న డబ్బులు తీసుకోవాలంటే 5000 లంచం ఇవ్వాలని అడుగుతున్నారు అంటూ స్పందనలో జిల్లా అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. పొదుపు ఖాతా నుండి రుణం తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లి అడుగుతే ఏపీఎం మీకు రుణం ఇవ్వద్దని చెప్పారని బ్యాంక్ అధికారులు బదులిస్తున్నారని బాధిత మహిళలు వాపోయారు గతంలో శ్రీనిధి నిధుల దుర్వినియోగంపై స్పందనలో ఫిర్యాదు చేసామని దాంతో ఏపిఎం సిసి తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు

. కూలి పనులు మానుకొని సమస్యను జిల్లా అధికారులకు తెలిపేందుకు ఇంత దూరం రావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సంఘటనపై నవంబర్ 23వ తేదీ గురువారం ఖండవల్లి డ్వాక్రా మహిళలు గంటా దర్గా కంతేటి సుభాషిని వేల్పూరు మాధవి కంతేటి విజయ అత్తిలి మీనా గోటేరు పద్మ దువ్వపు ఆదిలక్ష్మి కండ్రిగ లక్ష్మి కంతేటి జ్యోతి కోడిచుక్కల మని మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని తమ సొమ్ము తాము తీసుకోవడానికి లంచం అడుగుతున్న ఏపీఎం సీసీ లను శిక్షించాలని తమ ఖాతాల్లో మగ్గుతున్న లోను మొత్తానికి వడ్డీలు ఎవరు కడతారని వారు ప్రశ్నించారు.

24 నుండి ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం

- భక్తులందరూ సందర్శించాలని బికె సత్యవాణి విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఏ.వి.అప్పారావు రోడ్డులోని మహాలక్ష్మి గుడి వీధి మొదట్లో గల స్థలంలో బాబానగర్ 6వ వీధిలోని బ్రహ్మాకుమారీస్ రాజయోగ శిక్షణా కేంద్రం ఆధ్వర్యాన ఈనెల 24వ తేదీ నుంచి భక్తుల దర్శనం కోసం ద్వాదశ (12) జ్యోతిర్లింగాల నమూనాలను ఏర్పాటు చేస్తున్నట్లు దివ్యప్రకాశభవన్ నిర్వాహకురాలు బి.కె. సత్యవాణి తెలిపారు. బ్రహ్మాకుమారీస్ రాజయోగ శిక్షణా కేంద్రంలో గురువారం ఉదయం ఏర్పడుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పవిత్ర కార్తిక మాసం సందర్భంగా ఏర్పాటుచేస్తున్న జ్యోతిర్లింగాల దివ్య దర్శనం 24వ తేదీ సాయింత్రం 6 గం.ల నుంచి 27వ తేదీ రాత్రి వరకూ ఈ ఉంటుందన్నారు. 24 న ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం, 25న చైతన్య దేవతల ప్రదర్శన, 26న దీపోత్సవం, 27వ తేదీన రుద్ర జ్ఞాన యజ్ఞం (యాగం), సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆమె వివరించారు. ఆ కార్యక్రమాలన్నీ ఆయా రోజుల్లో ప్రతి రోజు సాయంత్రం 6 గంఎ.ల నుంచి జరుగుతాయని రుద్రజ్ఞానయజ్ఞం మాత్రం 27వ తేదీ ఉదయం 6 గం.ల నుండి ప్రారంభమవుతుందని వివరించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల నమూనాలను సందర్శించి పరమశివుని అనుగ్రహం పొందాలని ఆమె కోరారు. యజ్ఞానికి సంబంధించిన సామాగ్రి బ్రహ్మాకుమారీస్ వారే ఏర్పాటు చేస్తారని, దీపారాధన వస్తువులు, పూజా సామాగ్రి పెన్ను, వైట్ పేపర్లు ఎవరికి వారే తెచ్చుకోవాలని బికె సత్యవాణి సూచించారు. ఇందులో పాల్గొని మానసిక ప్రశాంతత పొందాలని ఆమె కోరారు. యజ్ఞంలో పాల్గొనదలచిన వారు 9392889392, 0883380471 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. బికె శ్రీదేవి స్వాగతం పలుకుతూ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ఆవిర్భావ ఉద్దేశ్యం వివరించారు. అశాంతి, రుగ్మతల నుంచి బయటపడి శాంతి, సౌఖ్యాలను పొందడానికి తమ సంస్థ కృషి చేస్తుందని ఆమె వివరించారు. బికె సతీష్, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విద్యార్థులకు సెమినార్

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులకు' ఎస్పెమెట్రిక్ సంశ్లేషణ పద్ధతులు' అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. విద్యార్థులలో పరణాభిలాషి, పరిశోధన దృష్టి పెంపొందించేందుకు ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు . మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని డాక్టర్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, వక్తగా విచ్చేసిన ఏ ఎస్ డి మహిళా కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె అనిత మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన దృష్టితో చదివి, సబ్జెక్టు పై పట్టు సాధించాలని అన్నారు. ఎస్పెమెట్రిక్ సంశ్లేషణ పద్ధతులను, సూత్రాలను మరియు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు ముఖ్యఅతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కెమిస్ట్రీ విభాగాధిపతి కే సురేష్ కుమార్ ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, కెమిస్ట్రీ అధ్యాపకులు వి సోమేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రత్నగిరికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాం

- ఈవో కే.రామచంద్ర మోహన్.

అన్నవరం,మేజర్న్యూస్ : రత్నగిరికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించినట్లు ఆలయ ఈవో కే.రామ చంద్ర మోహన్ తెలిపారు. రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కార్యనిర్వ హణాధికారి కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఈవో కె.రామచంద్ర మోహన్ మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులకు క్యూలైన్లో మంచినీళ్లు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలతో మరియు దేవస్థానం సిబ్బందితో అందిస్తున్నామన్నారు. సత్యనారాయణ స్వామివారి తెప్పోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయని, పంపా నదిలో సరిపడి నంతగా నిల్వ ఉంచేందుకు ఇరిగేషన్ అధికారులు సహకరించారని పంప సరోవరంలో హంస వాహనం మీద స్వామి అమ్మవార్ల ఊరేగింపు మూడుసార్లు తిరిగే వ్యవధిలో భక్తులంతా తిలకించే విధంగా ఘాట్ రూట్‌లో ఇరువైపులా శుభ్రం చేయించామన్నారు. భక్తులు ఎక్కువమంది తరలిరావాలని, కార్తీక పౌర్ణమి రోజు భక్తుల రద్దీ 1,50,000 మంది వరకు ఉండవచ్చని అంచనాగా తగినంత భద్రత సిబ్బందిని సమకూర్చామని, పౌర్ణమి రోజు సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమాన్ని కూడా వేదమంత్రాల నడుమ నిర్వహిస్తున్నామ

బహిరంగంగా పేకాట...

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణంలో ఎలాంటి భయం లేకుండా బహిరంగంగా పేకాడుతున్నారు. మధ్యాహ్నం వరకు ఎంతో బిజీగా వర్తకులతో నిండి ఉండే మాంసం విక్రయశాలలను కొందరు పేకాట రాయుళ్లు వారి అడ్డాలుగా మార్చుకుని పేకాడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పెకాడటం నేరం అని తెలిసి కూడా మధ్యాహ్నం ఇలా వ్యాపార స్థావరాలను క్లబ్బులుగా మారుస్తున్నారు. స్థానిక నెంబర్ 2 మార్కెట్ అయిన కొత్తూరు రోజువారీ మార్కెట్ లో చికెన్, మటన్ వ్యాపారుల కోసం కట్టించిన దుకాణాల్లో గురువారం మధ్యాహ్నం ఈ చిత్రం కనిపించింది. ఒక్క ఈ మార్కెట్ లోనే కాకుండా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వ్యక్తులు ఇలా భహిరంగ ప్రదేశాల్లో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వాటిపై పోలీసులు నిఘా ఉంచి పట్టణ పరిదిలో పేకాట, జూడాలు వంటి కార్యకలాపాలు జరగకుండా చూసి సమాజాన్ని సన్మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మైనర్ బాలిక నిశ్చితార్థం అడ్డుకున్న ఐసిడిఎస్ సిబ్బంది...

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణంలో ఒక మైనర్ బాలిక వివాహ తంతును ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది అడ్డుకున్నారు. స్థానిక తోటవారి వీధికి చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలికకు పెద్దాపురం పట్టణానికి చెందిన ఆమె మేనమామతో వివాహం చేసేందుకు బాలిక తల్లిదండ్రులు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఉదయం రహస్యంగా బాలికకు నిశ్చితార్థం చేసేందుకు ఏర్పాట్లు చెయ్యగా అంగన్వాడీ సూపర్ వైజర్ ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో కాకినాడ చైల్డ్ వెల్ఫేర్ జిఎంఎస్కె లక్ష్మిలు,స్థానిక అంగ న్వాడీలు వి.వెంకటలక్ష్మి, ఎం వి శ్రీలక్ష్మి, వానీదేవి, టి నాగమణిలు బాలిక గృహానికి వెళ్లి నిశ్చితార్థ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నాలుగో విడత ఆర్థిక సహాయం విడుదల

– జిల్లాలో 398 మంది లబ్ధిదారులకు రూ.2.80 కోట్ల లబ్ది

కాకినాడ, మేజర్ న్యూస్ : వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద కాకినాడ జిల్లాకు సంబంధించి నాలుగో విడతగా జూలై- సెప్టెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 398 మంది లబ్ధిదారులకు రూ.2.80 కోట్ల లబ్ది చేకూరుతోందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద నాలుగో విడత ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కాకినాడ గ్రామీణ, పట్టణం, పిఠాపురం శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పెండెం దొరబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర అయ్యాక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన నూతనంగా వివాహాలైన జంటలతో కలిసి వర్చువల్ గా హాజరయ్యారు. గౌరవ ముఖ్యమంత్రి కంప్యూటర్లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో లబ్ధి మొత్తాన్ని జమ చేసిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా.. ఎంపీ, ఎమ్మెల్యే, చైర్పర్సన్ లు, అధికారులతో కలిసి కాకినాడ జిల్లాలోని లబ్ధిదారులకు మెగా చెక్ ను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద ముఖ్యమంత్రి పెద్దమనసుతో ఇచ్చిన ఆర్థిక సహకారంతో వివాహ కార్యక్రమాల వల్ల కలిగే ఆర్థిక భారం తల్లిదండ్రులకు చాలావరకు తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా ఈ పథకం యొక్క నియమ, నిబంధనలు పటిష్టంగా ఉండడం వల్ల బాల్య వివాహాల్లో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. ప్రతి ఆడబిడ్డ తప్పనిసరిగా పదో తరగతి చదవాలనే ఈ పథకం నిబంధన కారణంగా ఆడబిడ్డల చదువుకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీ.వీ. రమణమూర్తి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

17వ డివిజన్‌లో జనసేన 'స్కాముపై చైతన్యం' కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో స్కాముపై చైతన్యం కార్యక్రమం జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ ఆధ్వర్యంలో 17వ డివిజన్ జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ ప్రాంతంలోను మరియు తోట కుమార్ ఆధ్వర్యంలో కొండయ్యపాలెం మిలిటరీ రోడ్డు నాలుగు రోడ్డు జంక్షన్ దగ్గర ప్రాంతంలోను జరిగింది.ఈ సంధర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ పి.ఏ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్ రోజుకొకటి బట్టబయలు చేస్తున్న ప్రభుత్వ అవినీతిలను తాము నాదెండ్లగారు మాట కాకినాడలో అందరినోట అనే నినాదంతో ప్రతిరోజూ చైతన్య యాత్రని చేస్తున్నామన్నారు. ప్రజలందరూ కలిసి తమ జీవనవిధానం సక్రమంగా జరగాలన్న ఉద్దేశంతో ఒక యంత్రాంగాన్ని ఎన్నుకోడం జరుగుతుందనీ దాన్నే నేటి సమాజంలో ప్రభుత్వం అంటారన్నారు. మరి అలాంటి ఉద్దేశంతో ఎన్నుకున్న నేటి ఈ వై.సి.పి. ప్రభుత్వాన్ని చూసి ఎన్నుకున్న ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. పాలనానుభవం లేక తప్పొప్పులు జరిగితే సరేలే మనఖర్మ అనుకోవచ్చుగానీ మరీ బరితెగించేసి అవినీతికి పాల్పడుతున్న ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్టు ప్రజా ప్రతినిధులే అవినీతికి పాల్పడితే ఇంక అధికారులు ఎందుకు మడికట్టుకుని కూర్చుంటారని ప్రశ్నించారు. అందుకే హలో ఏపి..బై బై వై.సి.పి అని ప్రజలే చెపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, ముల్లేటి లోక భగవాన్, అగ్రహారపు సతీష్, నాగిరెడ్డి నగేష్, తుమ్మలపల్లి సీతారాం దేవ్, మల్లేశ్వరరావు, అడప కుమార్, బొంతు సురేష్ బాబు, గంటిమి దుర్గాప్రసాద్, ముమ్మిడి పండు, గంటి మీ వాసు, అంజి, అడబాల వీరబాబు, పసుపులేటి వీరేంద్ర, పినిశెట్టి సురేష్, పొట్లూరి అక్షయ దుర్గా ప్రసాద్, గంపల ప్రసాద్, బస్వాని నాగబాబు, చోడిపల్లి సత్యవతి, వరిపల్లి ప్రసాద్,పాలెపు వీరబాబు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతన పరీక్ష హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

కాకినాడ, మేజర్ న్యూస్ : 2023-24 విద్యాసంవత్సరమునకు గాను జరగనున్న జాతీయ ఉపకార వేతన పరీక్ష (చీవీమీ) ది.03-12-2023 (ఆదివారం) ఉదయం 10:00 గంటల నుండి మద్యాహ్నం 1:00 గం. వరకు జరుగును. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థుల యొక్క హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్సైట్ www.bse.ap.gov.in నందు స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచడమైనది. కావున సంబంధిత ఉపాధ్యాయులు పాఠశాల ఖ-ణxూజు కోడ్ ను ఉపయోగించి లాగిన్ అయి తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల యొక్క హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసి విద్యార్థులకు అందజేయవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలియజేశారు.

కాపవరంలో టిటిడి నిధులతో నిర్మించే ఆలయ శంకుస్థాపన

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాపవరం గ్రామంలో నవంబర్ 23వ తేదీ గురువారం టి.టి.డి. నిధుల నుండి మంజూరు చేయించిన రూ10 లక్షల వ్యయంతో నిర్మించు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ శంకుస్థాపన చేసిన నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో ఈ ఆలయాన్ని మరింత సుందరంగా నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే శ్రీనివాస నాయుడు తో పాటు గ్రామ సర్పంచ్ బంటుమిల్లి రత్నాజీ, గ్రామ ఎంపిటిసి మెర్ల వెంకటేశ్వరరావు, గ్రామ సొసైటి అధ్యక్షులు, పెరవలి మండలం వైసిపి అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ మరియు సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహ సారదులు, మండల, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్ర జయప్రదం చేయాలి

తుని, మేజర్ న్యూస్ : కోదాడ పంచాయతీ సర్పంచ్ బూర్తి రత్నకుమారి నాని ఆధ్వర్యంలో తుని నియోజకవర్గం తొండంగి మండలం కోదాడ గ్రామంలో వైఎస్ఆర్సిపి గృహ సారధులు కన్వీనర్లకు ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక సాధికార బస్సు యాత్ర 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరిగే భారీ బహిరంగ సభకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా సామాజిక సాధికార బస్సు యాత్ర జయప్రదం చేయాలని తెలిపారు. తెలుగుదేశం హయములో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ మంజూరు చేసేవారు కాదని ఆయన ఆరోపించారు. ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారుని ఖాతాలో జమచేయడంజరుగుతుందనిఆయన అన్నారు.రాష్ట్ర భవిష్యత్తే తన లక్ష్యంగా నిరంతరం ప్రజలు శ్రేయస్సుకే శ్రమిస్తున్న జగన్మోహన్ రెడ్డిని, మంత్రి దాడిశెట్టి రాజా ను 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిన నాగరాజు, మడికి సూరిబాబు, మడికి అప్పలకొండ, శివకోటి అప్పలకొండ. సాదేనాగు, బోడపాటి అప్పారావు, శివకోటి రాజు, మడికి రాంబాబు, ఆలపు రామరాజు, పిట్టా నాగు, శర్మల దేవిడ్ రాజు, బద్ద ఆనందరావు, బద్ద దుర్గాప్రసాద్, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమము అభివృద్ధి

– ఎమ్మెల్సీ అనంత సత్యవతి భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : జగనన్న పాలనలో ఎక్కడ చూసినా సంక్షేమము, అభివృద్ధి లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఉభయగోదావరి జిల్లాలఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి లు అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని వాతంగి గ్రామంలోరూ 63 లక్షల వ్యయంతోఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగానిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసిప్రారంభించారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి పుట్టినరోజు వేడుకలు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం పేదల ఆర్థిక అభివృద్ధికి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో ఎంత నగదు జమ చేసిందో ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు తెలియజేశారు. అలానే ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కారం అవ్వాలని అధికారులను ఆదేశించారు. అలానే గ్రామ సర్పంచ్ భీమిరెడ్డిసుబ్బలక్ష్మి భర్త యాక్సిడెంట్లుగా మరణించడంతో సీఎం సహాయనిధి నుండి 2లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.గ్రామ సర్పంచ్ సుబ్బలక్ష్మి అధ్యక్షతన నిర్వహించినఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, మద్దాల వీర్రాజు, తోట రాజేశ్వరరావు,వైస్ ఎంపీపీ రాజేశ్వరి, కొంగర మురళీకృష్ణ, కామేష్, వెంకటేశ్వర రాజు, అంకం రవికుమార్, కనిగిరి వీరబాబు, నాగులాపల్లి కుసరాజు, సిహెచ్ ప్రసాద్,రాళ్ల గడ్డ అర్జున్, జాన్ బాబు తదితరులు ఉన్నారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, తాసిల్దార్ వై వి సుబ్రహ్మణ్యం ఆచారి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు. స్థానిక సీఐ ఎస్ కే బాజీ లాల్ ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ హెచ్ సి దుర్గారావు, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు.

రూ.కోటితో నిర్మించనున్న బిటి రోడ్డు శిలాఫలకం ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని లోదొడ్డి పంచాయతీకి చెంది లో దొడ్డి నుండి పాకవెల్తి కోటి రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణం నిమిత్తం శిలాఫలకాన్ని ఉభయగోదావరి జిల్లాలఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పాలన అందించడమే కాకుండా, గ్రామాల అభివృద్ధికి పెద్దపేట వేస్తుందన్నారు. అలానే పంచాయతీలో పేదల ఆర్థిక అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు కోటి రూపాయల వరకు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. లో దొడ్డిలోరెండేళ్ల క్రితం కల్తీ కళ్ళు తాగి మరణించిన ఐదుగురు గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి 3లక్షల చొప్పున గతంలో చెక్కులు అందజేయడం జరిగింది. వీరిలో ఒకరికి చెక్కు నగదు రూపంలో తీసుకోగా, మిగిలిన నలుగురికి వ్యాలిడిటీ టైం అయిపోవడంతోవాటిని వెనక్కిపంపి సీఎం రిలీఫ్ పండ్ నుండి నాలుగు చెక్కులు తెచ్చి బాధితులకు గురువారం సాయంత్రంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సచివాలయాలు కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, మిరియాల గనలక్ష్మి, సత్యవతి,అడపా కామేష్, వెంకటేశ్వరరాజు, జాన్ బాబు, దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ తదితరులు ఉన్నారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, తాసిల్దార్ వై వి సుబ్రహ్మణ్యం ఆచారి, డి ఈ మాధవి, జేఈఈ వీరభద్రరావు, ఏ పి ఓ సురేష్ కుమార్, పశువైద్యాధికారి తరుణ్ కుమార్, ఆర్ డబ్ల్యు జే ఈ, ఫారెస్ట్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఉన్నారు. స్థానిక సీఐ ఎస్ కే బాజీ లాల్ ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ హెచ్ సి దుర్గారావు, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు.

గుంతల రంపఎర్రంపాలెంకి.. తంటి కొండకు దారేది..

– జనసేన టిడిపిల ఆధ్వర్యంలో గుంతల రోడ్డులపై ర్యాలీ

గోకవరం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో అధ్వాసంగా మారిన రోడ్లను వెంటనే నిర్మించాలని జనసేన టిడిపి పార్టీల ఆధ్వర్యంలో మండలంలో గోకవరం గ్రామం నుండి తంటికొండ గ్రామం వరకు 3 కిలోమీటర్లు రంపయర్రంపాలెం గ్రామం వరకు 4 కిలో మీటర్ల మేర జనసేన టిడిపి నాయకులు కలిసి పాదయాత్ర చేస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ.. గోకవరం నుండి వెంకటేశ్వర స్వామి పుణ్య క్షేత్రమైన తంటికొండ వరకు సుమారు రోడ్డు కూడా కనీసం మనుషులు నడుచుకుంటూ కూడా వెళ్లలేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని, రాత్రి పూట ఇలాంటి రోడ్లలో ప్రయాణం చేస్తే ఆ చీకట్లో గుంతలమయమైన రోడ్డు సరిగా కనిపించక ఎక్కడ ప్రమాదాలకు గురౌతామో అని ప్రజలు ఎవరైనా కానీ ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే చాలా భయభ్రాంతులకు గురవుతున్నారు. పుణ్యక్షేత్రమైన తంటికొండ వెంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతి శనివారం వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చేవారిని కానీ ఇప్పుడు ఉన్న ఈ రోడ్డు దుస్థితిని చూసి భక్తుల రాక కూడా క్రమక్రమంగా తగ్గిపోయిందని గ్రామ ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ఆరోగ్య పరిస్థితి బాగా లేక ఆరోగ్య పరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లాలనుకునే ముసలి వారు మరీ ముఖ్యంగా కాన్పు కోసం గర్భిణీ స్త్రీలు ఎవరైనా ఇలాంటి రోడ్లపై హాస్పిటల్ కి వెళ్ళాలంటేనే చాలా భయపడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచిన నెల రోజులలోనే పాడైపోయే గుంతలు, గతుకులు మయంగా మారిన అన్ని రోడ్లు నిర్మించే ప్రక్రియ మొదలుపెట్టి పక్కా రోడ్లుగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

డిసెంబర్ చివరి నాటికి జె పీ వీ లక్ష్యాలు పూర్తి చేయాలి

– జగనన్న పాలవెల్లువ పురోగతిపై కరపత్రాలు ఆవిష్కరణ

– కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జగనన్న పాలవెల్లువ పథకం క్రింద జిల్లాలో డిసెంబర్ నెలాఖరులోగా పాడి గేదెల గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సమన్వయ అధికారులతో కలసి జగనన్న పాలవెల్లువ కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత , మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరులోగా పాడి గేదెల గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండింగ్ ప్రక్రియ కోసం మండలాల వారీగా మరియు ఆర్ బీ కే ల వారీగా కార్యాచరణ ప్రణాళికతో రోజువారీ పురోగతిని సాధించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాడి పశువులను కొనుగోలు చేసుకునేందుకు గాను లబ్దిదారు లకు రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లందరికీ ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. మహిళా పాడి రైతులు తమ జీవనోపాధిని పెంపొందించు కోవడంతో పాటు, పాడిపరిశ్రమను లాభదాయకమైన ఆదాయ వనరులుగా మార్చడం ద్వారా మహిళా సాధికారతకు చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ పథకం జిల్లాలో మరింత అభివృద్ధి చెందే విధంగా రోజువారీ పురోగతిని సమీక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీఎం జిల్లా డి హెచ్ ఓ ఎస్టిజి సత్యగోవింద్, పిడి వీణాదేవి, ఎల్డిఎం ప్రసాద్, ఇతర మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రిగా ఉంటే అంతా సంక్షేమమే...



సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగితే రాష్ట్రమంతా సంక్షేమమే జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ లు అన్నారు. సామర్లకోట పట్టణం లోని 12,13,25,26 వార్డుల్లో "ఆంధ్ర ప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి" కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ ముందు ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించారన్నారు. ఒక్కో వార్డుకు చూసుకుంటే రూ.15 నుంచి 20 కోట్లు వరకు ఫలాలను అందించారన్నారు. ఒక్క 12,13 వార్డులకు సంభందించి రూ. 15,74,49,068లు సంక్షేమాన్ని అందించడం ఆశ్చర్య కరమన్నారు. ఇలాటి సంక్షేమాన్ని అందించే ముఖ్యమంత్రి ఇకపై రాబోతున్నారు. కావున ప్రతిఫలం పొందిన కుతుంభాలన్నీ ఆయనను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల సచివాలయాల వద్ద పార్టీ పథకాలను ఎగురవేసి, సంక్షేమ ఫలాలు బోర్డుకు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దాల శ్రీనివాసు, ఆయా వార్డుల కౌన్సిలర్ లు, సచివాలయాల ఇంఛార్జి ఇరుసుమల్ల సాయి, పార్టీ నాయకులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ఇసుక దోపిడీ పై 4న సీపీఐ అందోళన

– భవన నిర్మాణ కార్మిక సంఘాలతో చర్చించి దశలు వారి ఆందోళన

– నాలుగవ రోజు సిపిఐ జనచైతన్య యాత్రలో తాటిపాక మధు

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : వైసీపీ పాలనలో ఇసుక మాఫియా అక్రమాలు పెట్రిగి పోతున్నాయని అదేవిధంగా ఈ మధ్యన మరల ఇసుక ధరలు పెంచారని దీనిపై భవన నిర్మాణ కార్మిక సంఘాలతో చర్చించి దశలు వారి పోరాటం చేస్తామని సిపిఐ అధ్వర్యంలో డిసెంబర్ 4 న జిల్లా కలెక్టరేట్ ఆందోళన చేస్తామని దీనిని అన్ని వర్గాలు వారు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు. గురువారము ఉదయము సిపిఐ జన చైతన్య యాత్ర నాలుగవ రోజు జాంపేట , లక్ష్మీవరపు పేట ప్రాంతాలలో జరిగింది . దీనికి ముఖ్య అధితిగా పాల్గున్న మధు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మద్యం ,ఇసుక అక్రమాలు సెలయేరుల పారుతున్నాయని అన్నారు నగరంలో అనేక ప్రజా సమస్యలు సీపీఐ శ్రేణులకు ప్రజల వివరిస్తున్నారని అన్నారు . ముఖ్యంగా వర్ధము వస్తే డ్రెనీజీ వ్యవస్థ లేక మురికి కూపంగా వార్డ్‌లు ఉన్నాయని అన్నారు . సాయంత్రం వేళ శ్యామల సెంటర్ నుండి మొరం పూడి వెళ్లే రహదారి ట్రాఫిక్ ఎక్కువుగా ఉంటుందని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌ను నగర ఔట్స్ కట్‌కు మార్చాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు . కోటిపల్లి బస్ స్టాండ్ మాదిరిగా నగర నాలుగు వైపులా లోకాల్ బస్ స్టాండ్‌లు నిర్మించాలని మధు అన్నారు. ఇంకా ఈ సమావేశములో జట్ల సంఘము అధ్యక్షులు కుంద్రాపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు , రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కె జ్యోతి రాజు, బి కే ఎం యు జిల్లా కార్యదర్శి టి లక్ష్మణ్, ఆకుల రామకృష్ణ , జట్ల సంఘము నాయకులు సురేష్ , ప్రసాద్, సతీష్, చంటి అప్పారావు పాల్గున్నారు

శృంగార వల్లభ స్వామి సన్నిధిలో మాజీ మంత్రి తోట నరసింహం ప్రత్యేక పూజలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తొలితిరుపతిలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని గురువారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మరియు కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు ప్రత్యేక దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, పలువురు వైసిపి నాయకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.
పిడిపి 2: దర్శనం

15 కెజిలు ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం, రూ.15వేలు జరిమానా

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు అమ్మే దుకాణదారులపై గురువారం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా 15 కె.జి.లు ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని, నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అమ్మే యజమానులకు రూ.15వేలు జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు తెలిపారు. మున్ముందు ఈ తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని, కావున షాపు యజమానులు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, గోనె సంచులు విక్రయించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో శానిటరీ సెక్రటరీలు దుర్గాప్రసాద్, రమణ, సత్తిబాబు, ప్రసాద్, జయరామ్, ప్రత్యూష, భవాని, పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి తానేటి వనిత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో చాగల్లులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత నిర్వహించారు.. గురువారం 164వ రోజు కార్యక్రమంలో భాగంగా చాగల్లు సచివాలయం -4పరిధిలో ఆమె పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చాగల్లు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ను పరిశీలించారు. అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి, విద్యా కానుక కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని పరిశీలించారు. వైద్యం అందుకుంటున్న రోగుల వైద్య పరిస్థితి పై ఆరా తీశారు. అలాగే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగన్నరేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల నుంచి వచ్చిన మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైన్ల సమస్యలపై సంబంధిత అధికారులను పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కుటుంబ సభ్యులకు వివరించారు. వారు పొందిన లబ్ధి

వివరాలతో కూడిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా తానేటి వనితకు ప్రజలంతా హారతులు పట్టి, పూలతో స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా.. అర్హత ఉండి ఏ సంక్షేమ పథకం అందకపోయిన తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్తుంటే జగనన్న పాలన గురించి చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే నియోజ కవర్గాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికీ తోడు నీడగా నిలుస్తున్నజగనన్నకి మీరంతా బాసటగా నిలవాలని, మీ అందరి దీవెనలు, ఆశీర్వాదాలు అందచేయాలని, మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చేయాలని ఆమె కోరారు. . గతంలో ఏ ప్రభుత్వంలో కూడా చూడని గొప్ప పరిపాలనను చూస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేసారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే చేరుస్తున్న ఘనత జగన్ దే అని హోంమంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో మల్లిబాబుకు ఆత్మీయ వీడ్కోలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో సమర్థవంతంగా పని చేసిన అధికారిగా ఆర్డీఓ మల్లిబాబు అందరి మన్ననలు పొందారని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయానికి డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ అధికారిగా బదిలీపై వెళు తున్న ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో పనిచేసిన మల్లిబాబు జిల్లాలో సమర్థవంతంగా పని చేసిన అధికారిగా అందరి మన్నన లను పొందడం గర్వకారణం అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిని ఎంపిక చేయడం మల్లిబాబు సమర్థతకు నిదర్శనం అన్నారు. జిల్లాలో పని చేసిన అధికారుల లో మల్లి బాబు ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని పేర్కొన్నారు. భవిష్యత్‌లో రానున్న రోజుల్లో ఒక మంచి అధికారిగా మన్ననలను పొందాలని కలెక్టర్ అభిలాష వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఉండే 250 పైగా డిప్యూటీ కలెక్టర్లు లో 5 గురిలో ఒకరిగా మల్లి బాబు ఒకరిగా ఉంటారనడం లో ఎటువంటి సందేహం లేదు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ పరంగా ఎంతో అనుభవం కలిగి ఉండి వ్యక్తి జిల్లా నుంచి బదలీ కావడం మనకు లోటు అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల కమిషన్ లో మరింత సమర్థవంతంగా పని చేస్తారని అభిలాష వ్యక్తం చేశారు. అధికారులను, సిబ్బందిని, ప్రజలను సమన్వయం సాధించడంలో మల్లిబాబు బదిలీపై వెళు తున్న ఆర్డీవో ఎస్. మల్లిబాబు మాట్లాడుతూ, ఈ జిల్లాతో 30 ఏళ్ల అనుబంధం వివిధ పదవుల్లో పని చెయ్యడం జరిగిందని అన్నారు. జిల్లాలో పనిచేసిన కాలంలో సహకరించిన అధికారులకు, సిబ్బంది పేరు పేరునా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డిఆర్వో జి. నరసింహులు, ఆర్డీవో ఎ. చైత్ర వర్షిణి, కొవ్వూరు ఆర్డీవో కృష్ణ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందనం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎమ్. భాను ప్రకాష్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని మల్లిబాబు సేవలను అభినందించారు.

మైనర్ బాలిక నిశ్చితార్థంను అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు

- తల్లితండ్రులకు కౌన్సిలింగ్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎ.మంగ ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణానికి చెందిన పెండ్లికుమారుడు (28 సం.లు) సామర్లకోట పట్టణానికి చెందిన మైనర్ బాలిక (16సం.ల 10నెలలు) ని గురువారం నిశ్చితార్థం చేయుటకు ముహూర్తం ఖరారు చేసుకోగా, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లకు, ఐసిడిఎస్ సిడిపిఓలకు సమాచారం మేరకు సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ వర్కర్లు వెంకటలక్ష్మి, వాణిదేవి, సచివాలయం అడ్మిన్ వెంకటేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్యకుమారి, ఎఎన్ఎం సుజాత, ఆశావర్కర్లు, వలంటీర్ల ఆధ్వర్యంలో బాలికకు, బాలిక తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30 వరకు శిబిరాల నిర్వహణ

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ప్రపంచ మధుమేహ దినోత్సవ నేపథ్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఏలేశ్వరం పట్టణంలోని బాలాజీ చౌక్ వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య నిపుణులు మాట్లాడుతూ ఆహార అలవాట్లను నియంత్రించుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సరైన నిద్ర వంటివి మధుమేహం నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం ద్వారా మధుమేహం సోకే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చన్నారు. మధుమేహంతో బాధపడేవారు వైద్యులు, డైటీషియన్ల సూచనల మేరకు ఆహారాన్ని స్వీకరించాలని, వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నవంబర్ 30వరకు జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంకీ ముఖ్య అతిథి గా బి గోపీ కృష్ణ గారు , మరియు ఫౌండేషన్ ప్రతినిధులు ఆనంద్ న్యూటన్, కేవివి సత్యనారాయణ, సుందరపు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో మధ్యాహ్న భోజన, శానిటేషన్ కార్మికుల ధర్నా

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద మిడ్డే మీల్స్,శానిటేషన్ కార్మికులు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రంపచోడవరం సీఐటీయూ జిల్లా ఉపధ్యక్షులు పి రామరాజు,మిడ్డేమీల్స్ వర్కర్ల యూనియన్ నాయకురాలు సింహాచలం,అక్కమ్మ, సరస్వతి,తదితరులు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా మరిచిదన్నారు.సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం శాంతియుతం గా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే కార్మికులపై ప్రభుత్వం నిర్బంధాలు ప్రయోగించిందని ఇది చాలా అన్యాయం అన్నారు,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తెల్సుకొవడానికి మధ్యాహ్నం భోజనం, స్కూల్ శానిటేషన్ కార్మికులందరూ ఐక్యంగా పోరాడటానికి సిద్ధం కావాలన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని,ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు,శానిటేషన్ వర్కర్లకు శ్రమకు తగిన వేతనం ఇస్తానని ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వం హామీలు అమలకు నోచుకోలేదన్నారు, శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే పోలీసుల ద్వారా నిర్బంధాలు ప్రయోగించి కార్మికుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వహిస్తుందని విమర్శించారు. మధ్యాహ్నన భోజన,అలాగే స్కూల్ శానిటేషన్ కార్మికుల బకాయి వేతనాలు సకాలం లో చెల్లించాలని,పెట్టుబడి బిల్లులు ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా విద్యార్థికి మెస్ చార్జీలు 20 రూపాయలకు పెంచాలని, ప్రతి నెల 5వ, తారీఖులోపు వేతనాలు చెల్లించాలని,అలాగే ఉద్యోగ భద్రతతో బాటు, ప్రమాద భీమా సౌకర్యాలు కలిపించాలని,యూనిఫామ్,వంటపాత్రలు ఇవ్వాలని,అలాగే మిడ్డే మీల్స్ వర్కర్లకు కనీస వేతనం రూ 10వేలు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ సురారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ వర్కర్ల యూనియన్ నాయకులు కుమారి,సీత, ఎం చిన్ని,ఎన్ నాగమణి, బి గంగ, వీరయ్యమ్మ ఎం రెడ్డమ్మ బి పండమ్మ వి భాగ్యలక్ష్మి, పాపాయమ్మ, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేను ప్రారంభించిన హోం మంత్రి తానేటి వనిత

చాగల్లు, మేజర్ న్యూస్ : విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి రైతన్నను ప్రతి అడుగులో చెయ్యి పట్టుకొని నడిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని పండగగా జగనన్న ప్రభుత్వం మార్చిందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. చాగల్లు మండలం మీనానగరంలో చాగల్లు సచివాలయం - 5 సంబంధించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మీనానగరంలో 21.8 లక్షల వ్యయంతో నూతన ఆర్బీకె నిర్మించారు. ముందుగా ఆర్బీకే ప్రాంగణంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. పగటిపూటే రైతన్నలకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నది జగనన్న ప్రభుత్వం మాత్రమే అన్నారు. అలాగే గతంలో ఎన్నడూ జరగని విధంగా ఇవాళ ప్రతి గ్రామంలో ఆర్బీకేలు కనిపిస్తున్నాయని, ఈ క్రాప్ ద్వారా ప్రతి ఎకరానూ నమోదు చేస్తున్నామన్నారు. గతంలో లేని విధంగా.... ఏ సీజన్ లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగియకమునుపే పంట నష్టపరిహారం జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యవసాయాన్ని పండగ చేసిన ప్రభుత్వం తనదేనని హోం మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఫోక్స్‌పేటలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కారం సురేష్‌బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి హాజరైయ్యారు. ఫోక్స్ పేట పంచాయితీలో వైసీపీ నాయకులు మడకం బుజ్జి దొర, పండా కృష్ణమూర్తి సమక్షంలో ప్రజలను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సారపు జోగిదొర, క్లస్టర్ ఇంచార్జ్ కారం సింహాచలం, యూనిట్ ఇన్చార్జి కుంజం బాపన్నదొర, బూత్ ఇంచార్జ్ కారం రాజగోపాల్, గొర్లె సునీత, సూర్యనారాయణ రాజు, పోచమ్మ, అబ్బాయి దొర, రియాజ్, గోవింద్ రెడ్డి, విష్ణు రెడ్డి, పండు దొర, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

గోరింటలో ప్రారంభమైన ఏకాహం

- పాల్గొన్న పలు భజన సమాజాలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం గోరింటలో పెద రామాలయం వద్ద 60వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఆలయకమిటి వారి ఆధ్వర్యంలో గురువారం కార్తీక మాసం పురస్కరించుకుని ఏకాహం కార్యక్రమం శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో ఈ ఏకాహం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏకాహంలో గ్రామ ప్రజలు, భక్తులు, వివిధ భజన సమాజల సభ్యులు సహకారం అందిస్తున్నారని, దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుపుతున్నట్లు ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓంశక్తి మహిళా భజన సమాజం సభ్యులు, షీరిడి సాయి మహిళా భజన సమాజం, రాయవరం మహిళా భజన సమాజం, కేదారేశ్వర గాయత్రి మహిళా భజన సమాజం (గుడివాడ), ఈశ్వరమ్మ మహిళా భజన సమాజం (పులిమేరు) సభ్యులుతో పాటు శ్రీ లలితా విఘ్నేశ్వర మహిళా భజన సమాజం, వజ్రకూటం విఘ్నేశ్వరం మహిళా భజన సమాజం, పి.రాయవరం భజన సమాజం, భజన సమాజాలు ఈ ఏకాహంలో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి బుజ్జి, మణుగుల శ్రీను, పిడుగు రామకృష్ణ, నాయుడు చంటిబాబు, నాయుడు ప్రకాశరావు, పచ్చిపాల చంద్రరావు, మిరియాల పాండవులు, ఉండ్రు తమ్ముడు, అడబాల నాగేశ్వరరావు, ఉండ్రు వెంకన్న, నాయుడు చంటిబాబు, జువ్వల పూసలు, ఈసం వీరబాబు, భక్తులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ నిషేధ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. కె. ప్రత్యూష కుమారి జి.ఎస్.ఎల్. మెడికల్ కళాశాలలో "మాదక ద్రవ్యాల నిషేధం" మరియు "ఆంధ్ర ప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టం, 1997" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. చెడు స్నేహాల వల్ల కానీ, పరిస్థితుల కరణంగా కానీ మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకూడదని, తాత్కాలిక ఆనందం కోసం వీటిని సేవించడం వల్ల అనేక రుగ్మతలకు గురవుతారని వివరించారు. "ఎన్.డి.పి.ఎస్. యాక్ట్, 1985" పై అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాలను కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయ-విక్రయాలూ... అన్నీ క్రిమినల్ నేరాలు అని, వీటికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి నేరాలలో పట్టుబడితే వారి భవిష్యత్తు దెబ్బతింటుందని, కాబట్టి అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడిన వారు స్వయంగా సహాయం కోసం ముందుకు వస్తే వారిపై ఎటువంటి నేర విచారణ ఉండదని, వారి వ్యసనముక్తి కోసం ఉచిత వైద్య సహాయం అందించబడుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ "నల్సా మాదక ద్రవ్యాల బాధితులకు న్యాయ సేవలు మరియు మాదక ద్రవ్యాల నిషేధం, 2015" పథకం ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడరాదని, ర్యాగింగ్ కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే హక్కు కళాశాల యాజమాన్యానికి ఉంటుందని, అలా చర్యలు తీసుకోని పక్షంలో చట్టం వారి పైన కూడా చర్యలు తీసుకుంటుందని వివరించారు. ర్యాగింగ్ కేసులో నేరం రుజువు అయ్యి 6 నెలలకన్నా ఎక్కువ కాలం శిక్షపడిన వారు కళాశాల నుండి డీబార్ చెయ్యబడతారని, మరే ఇతర విద్యా సంస్థలోను అడ్మిషన్ లభించదని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల డీన్ డా. వై.వి.శర్మ, ప్రిన్సిపల్ మేజర్ జనరల్ డా. వి.ఎస్. గురునాథ్, వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్.కె. మిశ్రా, రాజానగరం ఎస్.ఐ. సురేష్, ప్యానల్ లాయర్లు డి.వెంకటేశ్వర రావు, వి. విజయలక్ష్మి, జి.దేవి భవాని, పారా లీగల్ వాలంటీర్ కె.పెద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి జగనన్న

జగ్గంపేట, మేజర్ న్యూస్ : పేదల ముఖ్యమంత్రిగా జగనన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని, పేద ప్రజల మేలు కోరి ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నారని జగ్గంపేట మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా అన్నారు. జగ్గంపేట మండలం ఇరిపాక గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో వై. యస్.అర్ జెండా దిమ్మలను ఆవిష్కరించి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. అంతకు ముందు ఇరిపాక గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ పరంగా లబ్దిదారులకు మంజూరు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా మాట్లాడుతూ గతంలో లబ్ధిదారులను జన్మ భూమి కమిటీలు ఎంపిక చేస్తే ఈరోజు లబ్ధిదారులను పారదర్శకంగా అర్హత ఆధారంగా సచివాలయంలో ఉద్యోగులు, వాలంటీర్లు ఎంపిక చేస్తున్నారని అన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంతాల కతీతంగా ఈరోజు పాలన జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో గొప్పతనం ఏంటంటే అర్హత ఉంటే ఏ ఒక్కరూ పథకం అందకుండా ఆపలేరని, అర్హతలేని ఏ ఒక్కరికీ పథకం ఇవ్వలేరని అన్నారు. అవినీతి రహిత పాలన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర వితనాబివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇళ్ల అప్పా రావు కాపు, కాంద్రేగుల,గోళ్ళలగుంట,ఇరిపాక గ్రామ సర్పంచ్‌లు బొడిరెడ్డి చక్రారావు,వై.ఎస్. ఆర్ పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పెద్దాడ రాజబాబు, జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షుడు వంటిపల్లి రామన్నదొర, కిర్లంపూడి మండల పార్టీ అధ్యక్షుడు దోమాల గం గాధర్, పార్టీ నాయకులు పడాల విష్ణు, కంచి లక్ష్మణ దొర ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు

- కిట్లులో గతం కంటే ఎక్కువ రకాల మందులు - స్వల్ప అనారోగ్యం, చిన్న చిన్న గాయాలకు తక్షణ వైద్యం
- సిడిపిఓ జి.ఉష

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణ వైద్య సేవలు అందేలా మరో ముందడుగు వేస్తుందని, దీనిలో భాగంగా చిన్నారులకు స్వల్ప అనారోగ్యం, చిన్న చిన్న గాయాలకు తక్షణ వైద్య సేవలు అందించేలా ఫస్ట్ ఎయిడ్ కిట్లును అందించిందని సిడిపిఓ జి.ఉష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ జిల్లా ఐసిడిఎస్ అధికారుల సూచనల మేరకు పెద్దాపురం ఐసిడిఎస్ పరిధిలో 289 అంగన్‌వాడీలకు కేంద్రాలకుగాను తాజాగా అంగన్‌వాడీ కేంద్రానికి మరోమారు ఒకొక్కటి చొప్పున ఫస్ట్ ఎయిడ్ కిట్ (ప్రాథమిక చికిత్స మందులు)ను సరఫరా చేసిందని, గతంలో పంపిణి చేసిన మందుల కంటే ఎక్కువ మందులను అందించడంతో పాటు ఆటలాడేటప్పుడు తగిలే చిన్న చిన్న గాయాలను, కొద్దిపాటి జలుబు, ఇతర చిన్నపాటి గాయాలకు ప్రథమ చికిత్స అందించేందుకు ఈ కిట్లులోని 10 రకాలుకు పైగా ఔషధాలు ఉంటాయని సిడిపిఓ జి.ఉష తెలిపారు. అంగన్‌వాడీ మెడికల్ కిట్లులో పారాసిటమల్ సిరప్, ఐరన్ టాబ్లెట్స్, అయోడిన్, సిల్వర్, సల్ఫాడైజిన్, క్లోరోఫినరామిన్ మాలియట్, పురాజోలిడిన్, హ్యాండ్ శానిటైజర్, రోలర్ బ్యాండేజి, నియోమైసిన్, బెంజయిల్ బెంజోయెట్‌తో పాటు మరికొన్ని సిరప్‌లు ఉంటాయని, జ్వరం, తెగిన, కాలిన, గీరుకునే గాయాలు, కళ్ళు ఎరబడుట, చెవిపోటు, డీహైడ్రేషన్ అవ్వకుండా వంటి మందులు ఉంటాయని, ఏయే మందులను ఏలా ఉపయోగించాలోనని